సాక్షి

# బిల్ బోర్డుల వెనుక స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రచారం

హైదరాబాద్: స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ వినూత్న ఔట్-ఆఫ్-హోమ్ (ఓఓహెచ్) ప్రచారాన్ని ప్రారంభించింది. టాలెంటెడ్, కోరల్ మీడియాతో కలిసి చేపట్టిన ఈ క్యాంపెయిన్‌లో బిల్‌బోర్డుల వెనుక భాగాన్ని ప్రకటనల కోసం ఉపయోగించింది. 'మేము మీకు అండగా ఉన్నాం' అనే సందేశంతో రూపొందించిన ఈ ప్రచారం.. అవసరమైన సమయంలో ఆరోగ్య బీమా సంస్థ అండగా ఉంటుందనే భావనను చాటుతోంది. ప్రతి ఎనిమిది సెకన్లకు ఒక క్లెయిమ్‌ను పరిష్కరిస్తున్నామని, 16 వేలకు పైగా నెట్‌వర్క్ ఆస్పత్రులు, 1.6 కోట్లకు పైగా క్లెయిమ్‌లను పరిష్కరించినట్లు స్టార్ హెల్త్ తెలిపింది. అహ్మదాబాద్, కోల్‌కతా, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లో ఈ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్యాంపెయిన్ రూపొందించిన టాలెంటెడ్ సంస్థకు చెందిన ఆర్తి ముఖేద్కర్, ఆరుషి రాఘ్వా, అక్షత్ చతుర్వేది మాట్లాడుతూ.. 'బిల్‌బోర్డు వెనుక భాగాన్ని ఎంచుకోవడం ద్వారా స్టార్ హెల్త్ ఏం సూచిస్తుందో సరళంగా, గుర్తుండిపోయేలా చెప్పగలిగాం' అని తెలిపారు. స్టార్ హెల్త్ బ్రాండ్ అండ్ డిజిటల్ విభాగం హెడ్ కొత్త కార్తీక్ మాట్లాడుతూ.. ప్రతి ఎనిమిది సెకన్లకు ఒక క్లెయిమ్ పరిష్కారం, రూ.71,100 కోట్లకు పైగా క్లెయిమ్ సెటిల్‌మెంట్లు, 1.6 కోట్లకు పైగా క్లెయిమ్‌ల పరిష్కారం.. ఏళ్లుగా కోట్లాది మంది కస్టమర్లకు అందించిన మద్దతును ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు.